క్లుప్తంగా

ఆర్థికంగా ఎదిగేందుకే వృత్తినైపుణ్య శిక్షణ



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఆదిలాబాద్: ఆర్థికంగా ఎదిగేందుకే వృత్తి నైపుణ్య శిక్షణలు అందిస్తున్నట్లు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పీఎం విశ్వకర్మ యువజన పథకం కింద శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ప్రధాని నరేంద్రమోదీ అన్నివర్గాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అన్ని వృత్తుల వారిని ప్రోత్సహించేందుకు ఆర్థిక తోడ్పాటునందించడంతో పాటు వృత్తి నైపుణ్య శిక్షణను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు తాటిపెల్లి రాజు, సుభాష్, ఆకుల ప్రవీణ్, గంట సురేశ్, కనపర్తి చంద్రకాంత్ పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

నార్నూర్: టెలిమెడిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మంగళవారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ జితేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాట్లాడారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వైద్య శిబిరానికి వచ్చి వైద్యం చేయించుకోవాలని కోరారు. ఆయన వెంట సూపర్ వైజర్ చరణ్‌దాస్ చౌహన్, హెచ్ఈ రాథోడ్ తులసిదాస్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

బోథ్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మండలంలోని వివిధ పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యారంగంలో తలెత్తుతున్న సమస్యలపై చర్చించి, ప్రభుత్వం తక్షణంగా స్పందించాలని కోరారు. తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్, గోపికృష్ణ వలబోజు, నవ్వ వెంకట రమణ, సిర్పూర్ శ్రీనివాస్, తొగరి ప్రకాష్ పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ మనందరి బాధ్యత

నేరడిగొండ: అటవీ సంరక్షణ మనందరి బాధ్యత అని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. మండలంలోని కుమారి గ్రామంలో అటవీ శాఖ అధికారుల సమక్షంలో సోమవారం వనరక్షణ సమితి ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆత్రం లక్ష్మణ్, ఉపాధ్యక్షురాలిగా నడికుంటి నర్సమ్మలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా 16 మంది సభ్యులను గ్రామస్తుల ఓట్ల ద్వారా ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధి, అటవీ పరిరక్షణలో ఈ సమితి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలి



పాఠశాలను సందర్శిస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సోమవారం మండలంలోని భీంసరి ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతులు,ర విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మాజీ ఎంపీపీ గంద్రత్ రమేశ్, సెవ్వా జగదీష్, బట్టు సతీష్, కనక రమణ, దేవిదాస్, కుమ్ర రాజు, రాజేష్, కొత్తపల్లి సంతోష్ పాల్గొన్నారు.

గోరింటాకు సందడి

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని అదిలాబాద్ పట్టణంలో గల తిరుమల నగర్‌లో కాలనీ మహిళా కమిటీ ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ ప్రకారం గోరింటాకు చేతులకు పెట్టుకుని మురిశారు. అంతకు ముందు మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు స్నేహ, చంద రూపా, స్రవంతి, సుజాత, ఆకృతి, నీలా దేశ్‌పాండే, స్వరూప, సంజు తాయి, భాగ్యశ్రీ, సులోచన, సౌమ్య, మమత, సంగీత పాల్గొన్నారు.

‘కవితా సంకలనం’ ఆవిష్కరణ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రానికి చెందిన శరత్ రచించిన కవితా సంకలనం ‘తొలి పరిచయమే చివరి జ్ఞాపకం’ అనే పుస్తకాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సోమవారం ఆవిష్కరించారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్షణ చర్యలు కరువు..!

- మత్తడివాగు ప్రాజెక్టు వద్ద కానరని హెచ్చరిక బోర్డులు
- తరుచూ చోటు చేసుకుంటున్న ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు



నిండుకుండలా మత్తడివాగు ప్రాజెక్టు

తాంసి: మండలంలోని వడ్డాడి గ్రామ సమీపంలో ఉన్న మత్తడివాగు ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు రక్షణ కరువైంది. ప్రాజెక్టు వద్ద అందాలు వీక్షించేందుకు, ప్రకృతిని ఆస్వాధించేందుకు ఎక్కువగా ప్రజలు ఇక్కడికి వస్తుంటారు. సందర్శకులకు సరైన అవగాహన లేక గేట్ల వద్ద, ప్రాజెక్టులో ఎక్కువగా లోతు ఉన్న ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. సరదాగా చేపలు పట్టేందుకు ప్రాజెక్టు నీటిలో గల్లంతై మృత్యువాత పడుతున్నారు.

కనిపించని బోర్డులు..

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో మత్తడి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు అందాలను వీక్షించేందుకు చుట్టూ పక్కల ప్రాంతాలకు చెందిన పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ప్రాజెక్టు అంతరాష్ట్ర రహదారి పక్కన ఉండటంతో మహారాష్ట్ర, జిల్లా ప్రజలు ప్రాజెక్టు అందాలు వీక్షించేందుకు వస్తుంటారు. అక్కడ సరదగా గడిపే క్రమంలో నీటి అంచుల వరకు వెళ్త ప్రమాదాల బారిన పడుతున్నారు. అయితే అధికారులు ఎక్కడ కూడా హెచ్చరిక బోర్డులు మాత్రం ఏర్పాటు చేయలేదు. పర్యాటకులకు అవగాహన లేక లోతు ప్రాంతాలకు వెళ్తున్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రాజెక్టు వద్ద ఉన్న ప్రమాదకర ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రాజెక్టు సందర్శనకు వచ్చే ప్రజలకు ఎక్కడ లోతు, ప్రమాద ప్రదేశాలు తెలియకపోవడంతో ప్రాజెక్టు వద్దకు ఇష్టారీతిన వెళ్తున్నారు. అనుకొని ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతున్నారు. ప్రాజెక్ట్ వద్ద హెచ్చరిక బోర్డులు ఇప్పటికి ఏర్పాటు చేయలేదు. బోర్డులు ఉంటే అటు వైపుల వెళ్లకుండా ఉంటారు.

– సిరిగిరి మహేందర్, బీజేపీ నాయకుడు, తాంసి

నీటిని విడుదల చేసినప్పుడు..

ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చే క్రమంలో ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటికి దిగువకు వదులుతుంటారు. ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసేటప్పుడు ప్రాజెక్టును వీక్షించేందుకు అధికంగా పర్యాటకులు వస్తుంటారు. వరదనీరు వెళ్తుండగా.. సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు గేట్ల దిగువన, గేట్ల దగ్గరగా వెళ్తున్నారు. అనుకోని సమయంలో వరద నీటి ప్రవాహం పెరిగి వరదనీటిలో గల్లంతు అయ్యే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు స్పందించి పర్యాటకులకు తగిన రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజావాణిలో 202 దరఖాస్తులు



అర్జీలు స్వీకరిస్తున్న పీవో ఖుష్బూగుప్తా

ఉట్నూర్‌రూరల్: గిరిజన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన నీలాబాయ్ తనకి ఇందిరమ్మ ఇల్లు, గాదిగూడ మండలం కొలంగూడ గ్రామానికి చెందిన ఆత్రం కన్న ఎడ్ల జత, ఉట్నూర్ మండలం శంకర్ తండా గ్రామానికి చెందిన మనోజ్ ల్యాప్‌ట్యాప్ ఇప్పించమని కోరారు. పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగాధర్, ఏపీవో (పీవీటీజీ)మెస్రం మనోహర్, డీడీ అంబాజీరావు, సందీప్ కుమార్, మనోహర్, ఏవో దామోదరస్వామి, మేనేజర్ శ్యామల పాల్గొన్నారు.

ప్రభుత్వం 49 జీవో రద్దు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న పెందూరు దాదిరావు

నార్నూర్: కొత్త జీవోల పేరుతో ఆదివాసీలను అణచివేతకు గురిచేసే కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, 49 జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తుడందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జాడి రాజలింగుకు వినతిపత్రం అందజేశారు. ఆదివాసీలను కొత్త జీవోల పేరుతో అణచివేతకు గురిచేసే కుట్రలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో మెస్రం మాణిక్ రావు, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు, ఆడా శ్రీరాం, మడవి సాగర్, మెస్రం మోతిరం, ఆత్రం రమేశ్, మెస్రం జంగు, చిక్రం రవీందర్, సుర్పం మోతిరం, తెలంగారావు పాల్గొన్నారు.

తలమడుగు: జీవో 49ని వెంటనే రద్దు చేయాలని సోమవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజ్‌మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు జంగాల పోచన్న మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోతో ఆదివాసీలకు నష్టం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గేడం భుజంగరావు, ఆత్రం కృష్ణ, పేందుర్ శంకర్, ఆడ సోనేరావు, మడవి సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ని వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. జీవోతో గిరిజనులకు, రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జుగ్నాక్ భరత్, కనక గణేష్, గేడం భారత్, ప్రభాత్‌రావ్ పాల్గొన్నారు.

వలస లంబాడాలపై విచారణ జరిపించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నార్నూర్: వలస వచ్చి కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన లంబాడాలపై విచారణ జరిపించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సెడ్మాకి రామారావు డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. లంబాడా తెగకు చెందిన కొందరు వ్యక్తులు అమాయక కొలాం గిరిజనులకు సంబంధించి భూములను తమ పేరిట పట్టా చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి కొలాం గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాడవి నటరాజన్, కుంర జైతు, ఆర్కా గోవింద్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

బోథ్: బోథ్ పట్టణంలోని మోడల్ స్కూల్‌ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ పలు సమస్యలను వివరించారు. స్పందించిన ఆడె గజేందర్ అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో షేక్ షాకీర్, గౌస్ అలీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు సకాలంలో అందించాలి



తనిఖీ చేస్తున్న వ్యవసాధికారి ప్రమోద్‌రెడ్డి

తలమడుగు: రైతులకు అవసరం ఎరువులు సకాలంలో అందించాలని మండల వ్యవసాయాధికారి ప్రమోద్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సుంకిడి, తలమడుగు, ఝరి, గ్రామాల్లో ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు సరిపడ యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. అనంతరం రిజిస్టర్‌లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తలమడుగు సహకార సంఘం సీఈవో మోతి శ్రీనివాస్, రాజు, సిబ్బంది నగర్, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ

కైలాస్‌నగర్: ఓటర్ల జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించాలని ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ సంపతి శ్రీనివాస్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వో)లకు సోమవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అజీమ్, మాస్టర్ ట్రైనర్లు నూటెంకి సత్యనారాయణ, శ్రీహరిబాబు, అజయ్ పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులను నియమించాలి

నార్నూర్: ఐటీడీఏ పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులనే వార్డెన్, ప్రధానోపాధ్యాయులుగా నియమించాలని ఆదివాసీ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందుర్ సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో డీడీ జాదవ్ అంబాజీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. గాదిగూడ మండలంలోని పది పాఠశాలలు ఉపాధ్యాయులు లేక తెరుచుకోలేదన్నారు. కార్యక్రమంలో నటరాజ్, కొడప లింగు, తదితరులు పాల్గొన్నారు.

జొన్న డబ్బులు జమ చేయాలి

బోథ్: జొన్న పంట డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీజేపీ నాయకులు కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. వర్షాకాలంలో రైతులు సాగు పనులు చేస్తున్నారని ప్రభుత్వ రుణాల మంజూరుకు సంబంధించి స్పష్టత లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. సీనియర్ నాయకులు సుభాష్ సూర్య, మాజీ ఎంపీటీసీ రోహిదాష్, మనాల శేఖర్, రంజిత్ సింగ్, హరీశ్, కార్తీక్ యాదవ్, సురేందర్, జాదవ్ పవన్, సచిన్, నవీన్ పాల్గొన్నారు.

క్షయ నిర్మూలన ప్రతీఒక్కరి బాధ్యత

జైనథ్: మండలంలోని దీపాయిగూడ గ్రామంలో సోమవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా క్షయ నిర్మూలన అధికారి సుమలత హాజరై మాట్లాడారు. క్షయ నిర్మూలన ప్రతీఒక్కరి బాధ్యత అన్నారు. అదేవిధంగా క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. 102 మందికి ఎక్సరే పరీక్షలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మెడికల్ వైద్య సిబ్బంది వేణుగోపాల్ వేణుగోపాల్, పల్లవి, ప్రవళిక, ఆశ వర్కర్ నందిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

అబ్దుల్ ఖయ్యూం సేవలు మరువలేనివి

ఉట్నూర్‌రూరల్: పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి దివంగత కాంగ్రెస్ ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం సేవలు మరువలేనివని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఖయ్యూం సంస్మరణ సభ నిర్వహించారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ నమ్మి బలోపేతం కోసం చివరి శ్వాస వరకు కృషి చేశాడని కొనియాడారు. వారి కుంటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సాయం కుటుంబసభ్యులకు అందజేశారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి



హెల్త్ క్యాంపు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన

బజార్‌హత్నూర్: వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలంలోని వర్తమన్నూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ భీంరావ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపును సందర్శించారు. వర్షాకాలం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీటిని క్లోరినషన్ చేయాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎస్ సుశీల, ఎంఎల్‌హెచ్‌పీ సంఘవి, సూపర్‌వైజర్ ప్రమీల, హెల్త్ అసిస్టెంట్ రమేశ్, ఏఎన్ఎంలు సంగీత, పార్వతీ, అంగన్‌వాడీ సరోజ పాల్గొన్నారు.

నేరడిగొండ: ర్యాపిడ్ ఫీవర్ సర్వేలో భాగంగా సోమవారం మండలంలోని బుగ్గారంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు గ్రామస్తులను పరీక్షించి పలువురికి మందులు పంపిణీ చేశారు. అనంతరం నేరడిగొండ పీహెచ్‌సీ హెచ్ఈఓ పవార్ రవీందర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ స్వర్ణలత, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్తలు కమల, స్వాతి, అంగన్‌వాడీ కార్యకర్త కవిత పాల్గొన్నారు.

భీంపూర్: ప్రభుత్వం అందజేసే వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్ అన్నారు. మండలంలోని కరంజీ, దనోరా, గిర్గం హెల్త్ వెల్నెస్ కేంద్రాలకు చెందిన 71 మంది గర్భిణులకు డాక్టర్ కౌస్తూబా ఆధ్వర్యంలో సోమవారం స్కానింగ్, పలు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, మేఘ, రోహిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: ముదిరాజ్ కులస్తుల సమస్యల పరిష్కారానికి అన్నివిధాలా కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో నిర్వహించిన భీమన్న పండుగకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమన్న ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో పండ్లు, కూరగాయలు విక్రయిస్తున్న ముదిరాజ్ కులస్తులందరికీ తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న సైతం ఆలయానికి చేరుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, దారవేణి రాము, దార్ల రవి, బొజ్జ సంతోష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కంటెగాం గ్రామస్తులు



ఎమ్మెల్యేతో గ్రామస్తులు

బోథ్: మండలంలోని కంటెగాం గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

ప్రొసీడింగ్ అందజేత

బోథ్ మండలంలోని మామిడిగూడ గ్రామంలో నిర్మించనున్న హనుమాన్ ఆలయానికి రూ.12 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల ప్రొసీడింగ్ కాపీని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామస్తులకు సోమవారం ప్రొసీడింగ్ అందజేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఎల్ఓసీ అందజేత

బోథ్ మండలంలోని మర్లపెల్లికి చెందిన లాడేవార్ పార్వతికి చికిత్స నిమిత్తం రూ.14 లక్షల ఎల్‌వోసీని సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలోని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆమె కు టుంబసభ్యులకు అందజేశారు. హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో బోన్ మ్యారో సర్జరీ అవసరమైంది. ఆపరేషన్ ఖర్చు అధికంగా ఉండటంతో ఆమె కుటుంబసభ్యులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆశ్రయించగా రూ. 14 లక్షల ఎల్‌వోసీ అందించారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం..

తలమడుగు: మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 25 నుంచి నెలరోజుల పాటు చేపట్టనున్న సద్గురు శబరిమాత అఖండ జ్యోతి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని సోమవారం కజ్జర్ల గ్రామానికి చెందిన శబరిమాత భక్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మెట్టి కిరణ్ కుమార్, వెంకట్ రెడ్డి, జైపాల్, గణపతి పాల్గొన్నారు.

సమాచారం

ఆలయంలో లింగాష్టక పారాయణం

బోథ్: సొనాల మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఆలయంలో ప్రతీ సోమవారం భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొంటున్న సామూహిక లింగాష్టక పారాయణం 20వ వారానికి చేరింది. ఉదయం ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. మహిళలు, యువత, వృద్ధులు లింగాష్టకాన్ని పారాయణ చేశారు.

ఎస్సైకి సన్మానం

బోథ్: బోథ్ మండలానికి ఇటీవలే ఎస్సైగా నియమితులైన శ్రీసాయిని కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు వేర్వేరుగా సోమవారం సత్కరించారు. పూర్తిస్థాయిలో తాము సహకరిస్తామని వారు పేర్కొన్నారు. నాయకులు బొద్దు రంగారెడ్డి, గొల్లరాజు యాదవ్, మేరుగు భోజన్న, నర్సింహాదాస్, కట్ట భూమేష్ పాల్గొన్నారు.

సన్మానం

నేరడిగొండ: మండలంలోని మాదాపూర్ అభయాంజనేయ ఆలయానికి రూ.25లక్షలు మంజూరు చేసిన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపటేల్ పెందుర్ బండు, జుగ్నాక్ సాంబన్న, పెందుర్ వెంకట్‌రావు, సోయం లక్ష్మణ్, ఆడే వసంత్ రావు పాల్గొన్నారు.

ట్యాబ్స్ పంపిణీ

బోథ్: సొనాల మండలంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఎంపీ నగేశ్ సోమవారం విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఓఎన్జీసీ, సీఎస్ఆర్ నిధుల ద్వారా శిక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్యాబ్స్‌ను అందించినట్లు ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో ఓఎన్జీసీ ప్రతినిధులు మృత్యుంజయ్ అంజని, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నేరడిగొండ: మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన పన్నాల భోజారెడ్డి సతీమణి పన్నాల పుష్పాల ఆదివారం మృతి చెందారు. సోమవారం తేజపూర్ గ్రామంలో నిర్వహించిన ఆమె అంతక్రియల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం భోజారెడ్డిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పరామర్శ

ఇచ్చోడ: మండలంలోని దర్మంపూరి గ్రామంలో సోమవారం మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, పాండురంగ్, నర్వడే వెంకటేశ్, సాబీర్, చంద్రమోహన్ ఉన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ చట్ల గజ్జయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులు చట్ల వినిల్, చట్ల తరుణ్‌లను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

బోథ్: సొనాల మండలంలోని సంపత్ నాయక్ తండాకు చెందిన ఉపాధ్యాయుడు మోతి రామ్ ఇటీవల రోడ్డు ప్రమాదంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బోథ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు స్వచ్ఛభారత్ అభియాన్

ఇచ్చోడ: మండల కేంద్రంలో మంగళవారం స్వర్గదామంలో స్వచ్ఛఅభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సనాతన ధర్మసేవా సమితి సభ్యులు తెలిపారు. ఉదయం 7 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి నారాయణ మహరాజ్ హాజరు కానున్నాట్లు పేర్కొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సొసైటీ సభ్యులు

నేరడిగొండ: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు తిమోతి రమణ అన్నారు. సోమవారం మండలంలోని కుమారి ఉన్నత పాఠశాలలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమృత్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.